కుంభ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మాగనూరు, ఏప్రిల్ 8 : మండలంలోని బైరంపల్లిలో మారెమ్మ అమ్మవారి జాతరను మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా జాతరలో చేపట్టిన కుంభపూజలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్, నాయకులు రాజుల ఆశిరెడ్డి, మాజీ సర్పంచ్ మంజుల, రాఘవేంద్ర, ఈశ్వర్ యాదవ్, రవి, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక అందజేత

మక్తల్, ఏప్రిల్ 8 : ఆత్మ కూలులో ఈనెల 24న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణకు హాజరుకావాలని విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు జానకిరాముడు మంగళవారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు.

విద్య, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- ఈనెల 16 నుంచి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

ఫస్ట్ కోచింగ్ సెంటర్ అడ్మిషన్ ఫారాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 8: మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి ఎస్సై, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగులకు డీఎస్సీ గ్రూప్-1, 2, 3, 4తోపాటు వీఆర్ఏ, వీఆర్ఏ నియామకాల తోపాటు నిరంతర ప్రక్రియగా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్‌లో విద్య, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిసారించినట్లు వెల్లడించారు. త్వరలో కొన్ని వేల ప్రభుత్వ ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా వస్తాయన్నారు. అనంతరం గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ మహ్మద్‌రి యాజ్‌తో కలిసి ఉద్యోగార్థులకు శిక్షణ ఇచ్చే శిక్షకులు రవికుమార్‌లోకై, గాది బాలరాజు, నాని యాదవ్, రాజేంద్రచారి, తదితరులతో కలిసి మహబూబ్‌నగర్ ఫస్ట్ కోచింగ్ సెంటర్ అడ్మిషన్ ఫారంను ఆవిష్కరించారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరా జహంగీర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలి

రికార్డులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో వెంకటేరెడ్డి

- జెడ్పీ సీఈవో వెంకటేరెడ్డి

నవాబ్‌పేట, ఏప్రిల్ 8: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా పంచాయతీరాజ్ సిబ్బంది పనిచేయాలని జెడ్పీ సీఈవో వెంకటేరెడ్డి సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. మొదట రుద్రారం నర్సరీని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మండల కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అలాగే సిబ్బందితో మాట్లాడి కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు, సిబ్బంది నిరుపేదల పక్షాన ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరామ్‌నాయక్, ఎంపీవో భద్రు నాయక్, సూపరింటెండెంట్ గోవిందర్‌రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

GENERAL PUBLIC NOTICE

All the General Public are hereby informed that, My Clients Smt. V.P. Sunitha W/o. V.T. Prakash and (3) Others, R/o. H.No.7-4-121, Chairman Colony, Gaganpahad Village, Ranga Reddy District, have filed a Suit for declaration to declare the plaintiffs as owner, recovery of Possession and to declare sale Deed No's 6024/2003, 6025/2003 and 6026/2003 as null and void, against Syed Gafoorulhaq and Others, in respect of lands bearing Survey No. 144 Admeasuring Ac. 15-19 Gts Situated in limits of Chekkaloniguda, H/o. Kondurg Village & Mandal, Mahabubnagar District and same is bounded by **North:** Survey No. 145 Land of Shymalaiah, **South:** Survey No. 150 Land of B. Bheemaiah, **East:** Survey No. 136 land of G. Ramaiah & Survey No. 143 Land of K. Ramaiah & **West:** Survey No. 148 Land of Chennamma and others , vide O.S.No. 05 of 2021, on the file of Hon'ble Senior Civil Judge, Ranga Reddy District, at Shadnagar, and without having any manner of right, title and interest over the above said property, by creating fabricated Documents, trying to alienate the above properties in favour of Third Parties. As such, I am hereby caution all the General Public not to negotiate or enter any type of Sale Transaction with the above said person till finalization of above said suit. in respect of the above Sy.No's ., and even after this Publication, if any person or persons entered into any Transaction, they are held responsible for the cost and consequences thereon.

Sd/- **M/s. M A RAHEEM, M.A. IRSHAD**
Advocate
501/A, 5TH Floor Prajay Towers, Beside Indoor stadium, Opposite Ranga Reddy District court, L. B. Nagar Hyderabad, Telangana- 500074. **Ph.No.9848061761**

బహిరంగ ప్రకటన

తేది:08-04-2025

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడ మేమనగా, నా క్షయింటు శ్రీమతి సి. వసుధ భర్త సి. రాంమోహన్, వృత్తి గృహిణి, నివాసము బాదేపల్లి గ్రామము, జడ్చర్ల మండలము, మహబూబ్‌నగర్ జిల్లా గాలి తరఫున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలము, బాదేపల్లి గ్రామ శివారులోని **సర్వే నెంబర్లు 107 మరియు 141** యందలి **ప్లాట్ నెంబర్లు 3 మరియు 4**, విస్తీర్ణములు వరుసగా **265-00 చదరపు గజములు మరియు 282-66 చదరపు గజములు** పూర్తి విస్తీర్ణము **547-66 చదరపు గజములు** గల ప్లాట్లకు నా క్షయింటు యజమానురాలు. పై కనబరచిన ప్లాట్లకు సంబంధించిన లింకు దస్తావేసు **NOS. 6109/2006** మరియు **6049/2006,** S.R.O. జడ్చర్ల ప్రస్తుతము నా క్షయింటు ఆధీనములో లేవు. పై కనబరచిన లింకు డాక్యుమెంట్లకు సంబంధించి ఎవరికైనా ఏలాంటి అభ్యంతరాలు, అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి (5) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలుపగలరని ఇట్టి బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

పై ప్లాట్లకు హద్దులు: **తూర్పు:** 33 ఫీట్ల వెడల్పు రోడ్డు. **పడమర:** ఇతరుల ప్లాట్లు. **ఉత్తరం:** 33 ఫీట్ల వెడల్పు రోడ్డు. **దక్షిణము:** ప్లాటు నెం. 2

GOPAL JHAWAR, Advocate
30-141, Venkateshwara Colony, Jadcherla-509301, Mahabubnagar Dist.
Cell : 9291211196

లాయర్ల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

- బార్‌కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు అనంతరెడ్డి
- జిల్లా కోర్టులో విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు

జిల్లా కోర్టు ఎదుట నల్లబాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 8: న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుపర్చాలని న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన న్యాయవాదుల నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. న్యాయవాదులపై దాడులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో న్యాయవాది సయ్యద్ ముస్తాఫా అలీపై జరిగిన దాడికి నిరసనగా మహబూబ్‌నగర్ జిల్లా న్యాయవాదులు విధులు బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. న్యాయవాదుల రక్షణ చట్టం అమలుపర్చి నిందితులను కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమాల్లో ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షుడు వెంకటయ్య, కోశాధికారి వెంకట్రావు, సంయుక్త కార్యదర్శి నాగోజీ, పుట్టపాగ రఘుపతి, సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

జడ్చర్ల కోర్టులో విధుల బహిష్కరణ

జడ్చర్ల టౌన్, ఏప్రిల్8: జడ్చర్ల కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడారు. న్యాయవాదులపై వరుసగా జరుగుతున్న దాడులను ఖండించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. న్యాయవాదిపై దాడిచేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు మాలిక్‌షా కీ, మహేశ్వర్‌రెడ్డి, ఇఫ్తేకా రోద్దీన్, విశ్వేశ్వర్, రమేశ్, పాండుకుమార్, యాదిరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

జడ్చర్ల బార్‌కౌన్సిల్ అధ్యక్షుడిగా మాలిక్‌షాకీర్

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 8: జడ్చర్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా మాలిక్‌షాకీర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అడహక్ కమిటీ సభ్యులు మహేశ్వర్‌రెడ్డి, ఇఫ్తేకారోద్దీన్ సంయుక్తంగా మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్, ప్రధానకార్యదర్శి ప్రశాంత్, కార్యదర్శి రమేశ్, కోషాధికారి పాండుకుమార్, గ్రంథాలయ కార్యదర్శి విజయ్‌కుమార్, స్పోర్ట్స్ కార్యదర్శి లక్ష్మీనారాయణతో పాటు కార్యవర్గసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు జడ్చర్ల న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. నూతన కమిటీలో వివిధ పదవులకు ఒక్కో నామినేషన్ రావడంతో నామినేషన్ల పరిశీలన అనంతరం నామినేషన్లు వేసిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ముగిసిన వైద్య విద్యార్థుల శిక్షణ

మూసాపేట(అడ్డాకులు), ఏప్రిల్ 8: పాలమూరు యూనివర్సిటీలోని యూనిట్-6 వైద్య విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిక్షణ మంగళవారంతో ముగిసింది. 7రోజులు కందూరులోనే ఉంటూ గ్రామ పరిసరాలపై అధ్యయనం చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముగింపు సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చిన్నాదేవి మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులకు సహకారం అందించిన గ్రామంలోని ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన కందూరు రామలింగేశ్వరస్వామి సన్నిధిలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు, వైద్యవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 8: గుర్తు తెలియని వ్యక్తి అకస్మాత్తుగా కిందపడి దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు మహబూబ్‌నగర్ రూరల్ ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం ఎనుగొండలోని సరస్వతి ఆలయం కమాన్ వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి కిందపడడంతో గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు చేరుకొని దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈనెల 6వ తేదీన పెద్ద దవాఖానలో వెంకటేశ్ అనే పేరుతో ప్రాథమిక చికిత్స పొందినట్లు సమాచారం ఉందని, మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ దవాఖాన మార్చురీలో భద్రపర్చినట్లు తెలిపారు. మృతుడి ఒంటిపై నలుపు, తెలుపు డిజైన్ షర్టు, నీలిరంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడని, కుడి చేతిపై అంజి అనే పచ్చబొట్టు ఉన్నట్లు తెలిపారు.

చికిత్సపొందుతూ వ్యక్తి..

నవాబ్‌పేట, ఏప్రిల్ 8: మండలంలోని లోకిరేవుకు చెందిన కావలి సత్తయ్య(43) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. సత్తయ్య ఈనెల 3న సొంత పొలంలో వరి పంటకు పురుగుమందు పిచికారీ చేస్తుండగా.. మందు వాసన పీల్చుకొని అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానలో చేర్పించగా.. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడి కుమారుడు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వివరించారు.

మద్యంమత్తులో యువకుడి వీరంగం

- తండ్రి, అక్కపై దాడి: కేసు నమోదు

నవాబ్‌పేట, ఏప్రిల్ 8: మద్యానికి బానిసగా మారిన ఓ యువకుడు కన్న తండ్రి, తోడ బుట్టిన అక్కను చితకబాదిన ఘటన మండలంలోని కాకర్లప హాడ్‌లో మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై విక్రమ్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన దండు మొగులయ్య కొంతకాలంగా మద్యం తాగుతూ కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం మొగులయ్య మద్యంతాగి తండ్రి బాలయ్యను కొడుతుండగా.. అక్క మైబమ్మ అడ్డు కోగా.. ఇద్దరినీ కొట్టి గాయపర్చాడు. మైబమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వివరించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 8: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని కోడూరులో రేషన్‌కార్డు లబ్ధిదారు గోపాల్ కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ సన్నబియ్యం భోజనం చేశారు. ప్రభుత్వం నిరుపేదల సంక్షేమంలో భాగంగానే సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రాజీవ్ యువకిరణాలు ద్వారా రాయితీ రుణాలు అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డీపీఆర్వో శ్రీనివాస్, డీఎస్‌వో వెంకటేశ్, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు రవినాయక్, తాసీల్దార్ సుందర్‌రాజ్, ఎంపీడీవో కరుణశ్రీ పాల్గొన్నారు.

భోజనం చేస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన బడ్జెట్ కేటాయించలేదు

- ఎమ్మెల్సీ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్

మాగనూరు, ఏప్రిల్ 8 : ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన బడ్జెట్ కేటాయింపులు లేదని ఎమ్మెల్సీ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ అన్నారు. మంగళవారం మాగనూరు, కృష్ణ ఉమ్మడి మండలంలోని గుడేబల్లూరులోని మార్గదర్శి పాఠశాల వార్షికోత్సవానికి హాజరై మాట్లాడారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో 30 ఏళ్లుగా ఓ ప్రైవేట్ పాఠశాల దిగ్విజయంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందంటే అది విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలపై పెట్టుకునే నమ్మకమన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులను సమాజానికి కావాల్సిన విధంగా తీర్చిదిద్దాలని యాజమాన్యం, ఉపాధ్యాయులకు తెలిపారు. ప్లే స్కూల్ విధానం ప్రభుత్వ పాఠశాలల్లో లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, గాయకుడు కవి కిశోర్ కార్తీక్, సీఐ రామ్‌లాల్, ఎస్సై నవీద్, కరెస్పాండెంట్ నర్సింహులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బండ ప్రకాశ్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

మాదకద్రవ్యాలను నిషేధించాలి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 8: జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాదకద్రవ్యాల నిషేధంపై మాట్లాడారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయశాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి, ఆయా కమిటీలచే విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ గంజాయి సాగు, సరఫరాకు సంబంధించి 2022లో 3, 2024లో 3 కేసులు నమోదైనట్లు తెలిపారు. మాదకద్రవ్యాల నిషేధంపై రెవెన్యూ, వ్యవసాయశాఖ, పోలీస్, ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను మాదకద్రవ్యాల నిషేదిత జిల్లాగా మార్చాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీవో మేఘాగాంధీ, ఎక్సైజ్ సీఐలు అశోక్‌కుమార్, బాలకృష్ణ, ఎస్సైలు గురువయ్య, శిరీషా, అటవీశాఖ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

మద్దతు ధర పొందాలి

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 8: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అలాగే పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, కాకర్ల సురేశ్‌కుమార్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి మోద్రాన్ని ప్రారంభించారు. 17ఏండ్లుగా వేసవిలో చలి మోద్రాన్ని ఏర్పాటు చేసి పాదాచారుల దాహార్తిని తీరుస్తున్న నిర్వాహకుడు కాకర్ల భీమయ్యను అభినందించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మాజీ కౌన్సిలర్ సలీం, మారుతి తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ఆహార పదార్థాలు అందజేత

జడ్చర్ల(మిడ్జిల్), ఏప్రిల్ 8: నయోజకవర్గంలోని మిడ్జిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బీద క్షయ రోగులకు ఆహార పదార్థాలు అందజేసినట్లు డాక్టర్ శివకాంత్ తెలిపారు. మంగళవారం మిడ్జిల్ మండల కేంద్రంలో జాతీయ క్షయ నివారణలో భాగంగా నిక్షేయి పోషణ్ యోజన ఆధ్వర్యంలో లోక్ భారత్ ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో మండలంలోని 50మంది టీబీ రోగులకు బియ్యం, పప్పు, పల్లీలు, మంచినూనె అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో అయూబ్‌ఖాన్, యాసిన్‌ఖాన్, సూపర్‌వైజర్ ప్రసాద్, సునాద, టీబీ ఇన్‌చార్జి దేవయ్య, జంగయ్య, సంపత్, వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు తదితరులు ఉన్నారు.

పూలే, అంబేద్కర్ జాతరపై సమీక్ష

హన్వాడ, ఏప్రిల్ 8: మండల కేంద్రంలో ఈనెల 28, 29తేదీల్లో నిర్వహించే మహాత్మజ్యోతిబా పూలే, అంబేద్కర్ జాతరపై మంగళవారం వివిధ గ్రామాల దళిత సంఘాల నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య మాట్లాడుతూ.. మహనీయుల జాతరను విజయవంతం చేయాలని, ప్రతి గ్రామం నుంచి దళిత సంఘాల నాయకులు జనాలను సమీకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య, మాజీ ఎంపీటీసీ అంజన్న, నాయకులు కిరణ్, బాలరాజ్, రాములు, యాదయ్య, అంజమ్మలు, వసంతమ్మ, బాలయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

నారాయణపేట, ఏప్రిల్ 8: కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులపై నిరంకుశంగా అమలు చేస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి రాము పేర్కొన్నారు. మంగళవారం సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మూడోసారి అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. మోదీ ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్లకు అనుకూలంగా మారిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, మండల కార్యదర్శి నర్సింహ, ఏఐపీకేయూఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, టౌన్ కార్యదర్శి నారాయణ, అంజి, భీమేశ్, సుభాశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనకు వ్యతిరేకంగా నిరసన

ఊట్కూర్/మక్తల్, ఏప్రిల్ 8 : దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులు, కార్మికులు, సామాన్య ప్రజానికం పట్ల నియంతృత్వ పాలనను కొనసాగిస్తుందని సీపీఐ(ఎంఎల్ మాస్‌లైన్) డివిజన్ కార్యదర్శి సలీం, మండల కార్యదర్శి చెన్నప్ప అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో పార్టీ జెండాలతో నిరసన చేపట్టారు. మక్తల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ మాస్‌లైన్ జిల్లా నాయకుడు కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కనకరాయుడు, రాజు, బాలప్ప, అంజప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేటలో నిరసనలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రాము

మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన నాయకులు

గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దు

నారాయణపేట, ఏప్రిల్ 8: ప్రజలు గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీములపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారని, ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుందన్నారు. అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకే ఫైల్స్ వంటివి డౌన్‌లోడ్ చేసుకోరాదన్నారు. మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలన్నారు.

నేడు జాతీయ సెమినార్

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 8: డాక్టర్ బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య తెలిపారు. వాణిజ్యం నిర్వహణలో కృత్రిమ మేధస్సు పాత్ర, సవాళ్లు అంశంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, కళాశాల జాయింట్ డైరెక్టర్లు యాదగిరి, డీఎస్ఆర్ రాజేందర్‌సింగ్, పీయూ వీసీ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, మేధావులు హ